


జంట జలాశయాలకు భారీగా వరదనీరు
మరోమారుమూసీలోకి నీటి విడుదల
4

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక - 179 ఆదివారం 5 అక్టోబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# స్థానికంపై ముందుకే

## ప్లాన్-ఏ కాకపోతే ప్లాన్-బీకి సన్నాహాలు

**కోర్టుల్లో అఫిడవిట్ల నేపథ్యంలో సర్కారు నిర్ణయం**

**అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి : మంత్రులకు సీఎం దిశా నిర్దేశం**



**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**
'ఇప్పటికే చాలా ఆలస్యమైంది. అందువల్ల ప్రభుత్వ పరంగా రిజర్వేషన్లు సాధ్యం కాకపోతే.. పార్టీ పరంగానైనా ముందుకెళ్లాలి. కానీ ఎన్నికలకు వెళ్లి తీరాలి.. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలి%ా%' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఆ పార్టీ ప్రజా ప్రతినిధులకు తాజాగా చేసిన దిశా నిర్దేశం ఇది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కొందరు హైకోర్టుకు వెళ్లటం, ఈనెల 8న దానిపై తీర్పు వెలువడనుండటం, మరికొందరు ఇదే అంశంపై సుప్రీంకోర్టు గడపతొక్కటం తదితర పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ నేతలకు సీఎం ఈ రకంగా ఆదేశాలిచ్చినట్టు తెలిసింది. దీనిపై పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌తో కూడా ఆయన పలు దఫాలు సమాలోచనలు చేశారు. వాస్తవానికి బీఆర్ఎస్ హయాంలో స్థానిక సంస్థల్లో 22.78 శాతం మేర రిజర్వేషన్లను ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించారు. మిగతా 2లో...

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ

**రైతులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగదు**

**భూసేకరణలో నాటి బిఆర్ఎస్ నిర్లక్ష్యంతో ఆలస్యం**

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి**



**నల్లగొండ, అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతు ందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి మిగతా 2లో...

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

**శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' సాకారం**

**కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మోడీ**

**బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీశ్ కుమార్**



2లో.

# ఆర్టీసికి దసరా బోనాంజా

## 110 కోట్ల ఆదాయం దక్కినట్లు వెల్లడి



హైదరాబాద్,**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)** బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్ఆర్టీసీకి రూ.110 కోట్ల మేర ఆదాయం సమకూరినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ సారి 7,754 ప్రత్యేక బస్సులు నడపాలని తొలుత నిర్ణయించినప్పటికీ.. ఆశించిన మేర ప్రయాణికులు లేకపోవడంతో 5,300 వరకు మాత్రమే తిప్పినట్లు అధికారులు వెల్లడించారు. ప్రత్యేక బస్సుల్లో ఈసారి 50 శాతం వరకు అదనపు ఛార్జీలను వసూలు చేశారు. గత ఏడాది ఇదే సీజన్‌లో 6300 ప్రత్యేక బస్సులు నడపగా.. రూ.114 కోట్ల ఆదాయం వచ్చింది. గత ఏడాదితో పోల్చితే.. ఈసారి సొంతూళ్లకు వెళ్లిన ప్రయాణికుల సంఖ్య తక్కువగా ఉందని, కొందరు ప్రైవేటు వాహనాలనూ ఆశ్రయించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. తిరుగు ప్రయాణానికి సంబంధించి ఈనెల 5, 6వ తేదీల్లో రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలని సంస్థ నిర్ణయించింది.

# కేసీఆర్‌పై కక్షతో ఆస్పత్రులపై నిర్లక్ష్యం

**బస్తీ దవాఖానాలకు సుస్తీ పట్టించిన కాంగ్రెస్**

**వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆస్పత్రుల పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**కొత్తపేటలో నిర్మిస్తున్న టిమ్స్ ఆస్పత్రి సందర్శన**



ఎల్బీనగర్/కొత్తపేట**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**
కేసీఆర్‌పై కక్షను ఆస్పత్రులపై చూపించడం దారుణమని, తమ ప్రభుత్వంలో తలపెట్టిన నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల(టిమ్స్) నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. ఎల్బీనగర్‌లో కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని శనివారం ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, కాలేరు వెంకటేష్, వివేకానంద్‌తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ వందేండ్ల ముందుచూపుతో హైదరాబాద్ నలు దిక్కులా నాలుగు టిమ్స్ ఆస్పత్రులు, వరంగల్ హెల్త్ సిటీ, నిమ్స్ విస్తరణ వంటి ప్రాజెక్టులు ప్రారంభించారని తెలిపారు. కానీ చేతగాని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాటిని రెండేండ్లుగా అర్ధాంతరంగా వదిలేసిందన్నారు. మిగతా 2లో...

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు లొంగిపోవాల్సిందే

**ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే మంచిది**

**వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం**

**జగదల్ పూర్ పర్యటనలో కేంద్రహోంమంత్రి అమిత్ షా**



రాయ్‌పూర్,**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.
మిగతా 2లో...

## తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు..

# సుప్రీంకోర్టులో పిటిషన్

**హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన వంగ గోపాల్ రెడ్డి**

**ఈ నెల 6న విచారించనున్న జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం**

**ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు మోగిన నగారా**



న్యూఢిల్లీ,**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**
తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్ రెడ్డి అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిగతా 2లో...

# పీఓకేలో హింస...

**పాక్ చర్యలను తీవ్రంగా**

**ఖండించిన భారత విదేశాంగ శాఖ**

**నిరసనకారులపై పాక్ దళాల అణచివేత**

**హింసాత్మక ఘటనల్లో 10 మందికి పైగా మృతి, పలువురికి తీవ్ర గాయాలు**



## పీఓకేలో హింస... పాక్ చర్యలను
# తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ

న్యూఢిల్లీ,**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**
పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో నిరసనకారులపై పాకిస్థాన్ దళాలు జరుపుతున్న అణచివేతను భారత్ తీవ్రంగా ఖండించింది. అక్కడి ప్రజలపై పాక్ సైన్యం దారుణాలకు పాల్పడుతోందని, ఈ హింసాత్మక ఘటనల్లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.గత కొన్ని రోజులుగా పీఓకేలో తమకు కనీస హక్కులు కల్పించాలని, వ్యవస్థీకృత అణచివేతను ఆపాలని కోరుతూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో ఇప్పటివరకు కనీసం 10 మంది పౌరులు మరణించగా, అనేకమంది గాయపడ్డారు. ఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు."పీఓకేలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న నిరసనలు, అమాయక పౌరులపై పాకిస్థాన్ దళాల దౌర్జన్యాలపై వస్తున్న నివేదికలను మేము గమనిస్తున్నాం. చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి వనరులను పాకిస్థాన్ ప్రణాళికాబద్ధంగా దోచుకోవడమే ఈ హింసకు అసలు కారణం" అని జైస్వాల్ విమర్శించారు.జమ్మూ కశ్మీర్, లడఖ్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని, భవిష్యత్తులో కూడా అలాగే ఉంటాయని ఆయన పునరుద్ఘాటించారు. పీఓకేలో జరుగుతున్న భయంకరమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాకిస్థాన్ తప్పకుండా జవాబుదారీగా ఉండాలని భారత్ డిమాండ్ చేసింది.మరోవైపు, పాకిస్థాన్‌కు చెందిన మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్‌సీపీ) కూడా పీఓకేలో హింసపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌరులు, భద్రతా సిబ్బంది మరణాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాపాడాలని పేర్కొంది. నిరసనకారులతో పాక్ ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం కావడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటీఐలు కీలకం

న్యూఢిలీ**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు.

అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో

యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బ్జడెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. దిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# స్థానికంపై ముందుకే

(మొదటి పేజీ తరువాయి)
రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదనే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో అప్పట్లో ఆ మేరకు అసెంబ్లీ తీర్మానించింది. తద్వారా రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా జాగ్రత్తపడ్డారు. కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్%8ా% బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామంటూ కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రకటించింది. ఆ మేరకు ఇప్పుడు జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీల్లో రిజర్వేషన్లను రాష్ట్ర ఎన్నికల సంఘం ఖరారు చేసింది. దాంతోపాటే ఎలక్షన్ షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. అయితే ఆ తర్వాత కొందరు ఇటు హైకోర్టును, అటు సుప్రీంకోర్టును ఆశ్రయించటంతో%8ా% 'ప్లాన్-ఏను అమలు చేయలేకపోతే ప్లాన్-బీకు వెళదాం%8ా%' అనే సంకేతాలను సీఎం రేవంత్ కాంగ్రెస్ శ్రేణులకు ఇచ్చారు. న్యాయస్థానాల్లో తీర్పులు ఎలా వచ్చినా%8ా% ఎన్నికలను ఆపకుండా 'ముందుకే వెళ్లేలా%8ా%' ప్లాన్‌ను అమలు చేయాలంటూ ఆయన వారికి మార్గదర్శనం చేశారు.%గతంలో కేసీఆర్ సర్కారు ఇచ్చిన 22.78 (ఇంచుమించు 23 శాతం) శాతం రిజర్వేషన్లకు అదనంగా ఇప్పుడు 19 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన సంగతి విదితమే. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, కుల గణన ప్రకారం వీటిని ఖరారు చేసినట్టు రేవంత్ సర్కారు చెబుతోంది.

ఇదే విషయాన్ని కాంగ్రెస్ శ్రేణులు కూడా కింది స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి. ఇప్పుడు హైకోర్టు, సుప్రీం కోర్టులు%8ా% అందుకనుగుణంగా తీర్పులను వెలువరిస్తే, కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులూ ఉండబోవు. ఒకవేళ దానికి భిన్నమైన తీర్పులు వెలువడితే ఏం చేయాలన్నదే ప్లాన్-బి. అలాంటి క్లిష్ట పరిస్థితే ఎదురైతే బీఆర్ఎస్ హయాం లో ఖరారు చేసిన 23 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వపరంగా ఇచ్చి%8ా%మిగతా 19 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ పరంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

ఎన్నికల సంఘం ఇప్పటికే ఈ 19 శాతాన్ని కూడా కలిపి రిజర్వేషన్లను ఖరారు చేసిన నేపథ్యంలో%8ా% అది తమకు సానుకూలంగా మారుతుందని ఆయన భావిస్తున్నారు. '42 శాతం రిజర్వేషన్లు ఇవ్వటానికి మేం చేయాల్సిన ప్రయత్నమంతా చేశాం. అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపాం, కానీ దానిపై మోడీ సర్కార్ ఏమీ తేల్చటం లేదు, ఇక్కడ బిల్లు పాస్ చేసి, గవర్నర్‌కు పంపితే, ఆయనా ఎటూ తేల్చటం లేదు, ఈ రకంగా ప్రభుత్వపరంగా రిజర్వేషన్లను అమలు చేయటానికి మాకు అనేక ప్రతిబంధకాలున్నాయి. అందుకే ఇచ్చిన మాట ప్రకారం, కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నాం%8ా%' అంటూ ఆయన ప్రచారం చేయనున్నారు. తద్వారా ప్రతిపక్ష పార్టీలను సందిగ్ధంలో పడేయాలన్నది ఆయన వ్యూహంగా కనబడుతున్నది.

**పంచాయతీరాజ్ శాఖకు ఆదేశాలు**
%'మనం అనుకున్నట్టు ప్లాన్-ఏ అమలైతే ఓకే.. లేదంటే ప్లాన్-బీకు కూడా వెళ్లేందుకు సంసిద్ధంగా ఉండండి.. ఆ రకంగా అన్ని ఏర్పాట్లూ పూర్తి చేయండి%8ా%' అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారులకు తాజాగా ఆదేశాలు వెళ్లాయి. ఆ మేరకు వారు ఆ ప్రయత్నాల్లో నిమగమై ఉన్నారు. ఒకవేళ ప్లాన్-బీని అమలు చేయాల్సి వస్తే, అందుకోసం ఇటు క్షేత్రస్థాయి అధికారులను, అటు కాంగ్రెస్ శ్రేణులను సిద్ధం చేసేందుకు వీలుగా ఇప్పుడు విడుదల చేసిన ఎన్నికల షెడ్యూల్‌లో మార్పులు, చేర్పులు చోటు చేసుకునే అవకాశముందని పంచాయతీరాజ్‌శాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి అభిప్రాయపడ్డారు. అదే జరిగితే జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికలు ఒక వారంపాటు వాయిదా పడతాయి.. అంతేతప్ప కచ్చితంగా ఎన్నికలు జరిగి తీరతాయని ఆయన స్పష్టం చేశారు.

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

(మొదటి పేజీ తరువాయి)
అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం



విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో, సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే.. అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం ఇయ్యలే, ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు.

# ఆదాయంలో ఏపీ జోరు.. జీఎస్టీ వసూళ్లలో సరికొత్త రికార్డు

న్యూఢిల్లీ,**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)**
ఏపీ ఆదాయార్జనలో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ ఆర్థికంగా పటిష్ఠమైన పునాదులపై పయనిస్తోంది. ప్రత్యేకించి 2025 సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయికి చేరడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలాన్ని స్పష్టం చేస్తోంది. అంచనాలను మించి రాబడి నమోదు కావడం, వాణిజ్య పన్నుల శాఖ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ ఏడాది సెప్టెంబర్‌లో రాష్ట్రానికి నికర జీఎస్టీ రూపంలో రూ.2,789 కోట్ల ఆదాయం రాగా, స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.3,653 కోట్లుగా నమోదయ్యాయి. 2024 సెప్టెంబర్‌తో పోల్చి చూస్తే నికర రాబడి 7.45 శాతం పెరిగింది. ఇది రాష్ట్ర ఆర్థిక చరిత్రలో ఓ మైలురాయిగా అధికారులు అభివర్ణిస్తున్నారు. రాష్ట్ర జీఎస్టీ (ఎస్‌జీఎస్‌టీ) రూపంలో రూ.1,185 కోట్లు, ఐజీఎస్‌టీ సర్దుబాటు ద్వారా మరో రూ.1,605 కోట్లు ఖజానాకు చేరాయి. రాష్ట్రంలో వస్తు వినియోగం పెరగడంతో పాటు, పన్నుల సేకరణలో అధికారులు కఠినంగా వ్యవహరించడమే ఈ వృద్ధికి కారణమని ప్రధాన వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఎ. బాబు తెలిపారు.జీఎస్టీతో పాటు ఇతర పన్నుల వసూళ్లలోనూ ఏపీ ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధించింది. పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ రూపంలో సెప్టెంబర్‌లో రూ.1,380 కోట్ల ఆదాయం వచ్చింది. గత మూడు నెలలుగా పెట్రోల్ అమ్మకాలు నిలకడగా పెరగడమే ఇందుకు దోహదం చేసింది. మరోవైపు వృత్తిపన్ను వసూళ్లలో ఏకంగా 43.75% వృద్ధి నమోదవడం విశేషం. రాష్ట్రంలో వాణిజ్య కార్యకలాపాలు, ఉద్యోగిత పెరిగిందనడానికి ఇది సూచికగా నిలుస్తోంది.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు లొంగిపోవాల్సిందే

(మొదటి పేజి తరువాయి)
బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు..


## తెలంగాణ స్థానిక ఎన్నికలు.. సుప్రీంకోర్టులో పిటిషన్

(మొదటి పేజి తరువాయి)
జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ నెల 6న ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. 50 శాతానికి మించి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని, ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధమంటూ తన పిటిషన్‌లో పేర్కొన్నారు.మరోవైపు, బీసీ రిజర్వేషన్లకు సంబంధించి మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఈ నెల 8న తిరిగి విచారణ జరపనుంది. ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో రిజర్వేషన్ల అంశం హైకోర్టు, సుప్రీంకోర్టుకు చేరడం గమనార్హం.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది.

## కేసీఆర్‌పై కక్షతో ఆస్పత్రులపై నిర్లక్ష్యం



(మొదటి పేజి తరువాయి)
కేసీఆర్‌కు మంచి పేరు రావద్దన్న ఉద్దేశంతోనే ఆస్పత్రుల నిర్మాణాలను పూర్తి చేయకుండా అలసత్వం వహిస్తున్నారని విమర్శించారు. తాము భూసేకరణ, టెండర్లు, డిజైన్‌లు, నిధులు అన్నీ పూర్తి చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేండ్లలో ఐదు అంతస్తుల స్లాబులు మాత్రమే వేసిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆస్పత్రి గతేడాదే ప్రజలకు అందుబాటులోకి వచ్చేదని, ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు పేరు వస్తుందోననే పనుల్లో ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. ఇదే ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనాతీరుకు నిదర్శనమన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ స్థాపనకు రూ.176 కోట్లు మంజూరు చేసి జీవో కూడా విడుదల చేసినప్పటికీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ప్రాజెక్టును రద్దు చేసిందని తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రులలో ఇంతకుముందు 72 శాతం ప్రసవాలు జరిగితే, ప్రస్తుతం అవి 50 శాతానికి తగ్గిపోయాయని అన్నారు. బస్తీ దవాఖానల డాక్టర్లు, సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదని, పేదలకు ఆరోగ్యసేవలు దూరమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1400 కోట్లకు చేరాయన్నారు. రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. వరంగల్ హెల్త్ సిటీ, టిమ్స్ ఆస్పత్రుల పనులను యుద్ధ ప్రాతిపదికన ఆరు నెలల్లో పూర్తి చేయాలని, లేకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ పర్యటనలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ చంద, జలంధర్, మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, జిన్నారం విఠల్ రెడ్డి, బీఆర్ఎస్ ఆరేకేపురం డివిజన్ అధ్యక్షులు అరవింద్ శర్మ, చైతన్యపురి డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్, బిజినపల్లి వెంకటేశ్వర్ రావు, కొండల్ రెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, రమేష్ ముదిరాజ్ ఉన్నారు.



# సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులనే గెలిపించండి

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు.**



**బయ్యారం/అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త):**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులనే గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం గంగారపు భిక్షం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు. మోకాళ్ళ మురళీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అవకాశవాద పార్టీలను ఓడించి ప్రజల పక్షాన పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడ%శీ%లో గోరంగా విఫలమాయిందని, రైతులు పంటలు పండించుకోవడానీకి కావలసిన యూరియానుసకాలంలో అందించకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆదివాసీ ప్రజల పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా వారు సేద్యం చేసుకుంటున్నా భూములను ఆక్రమించుకుందని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయకుండా తిరిగి మరోసారి ప్రజలను మోసపుచ్చుడానికి వస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ ఎంఎల్ నూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యాకన్న,సూర్ణపాక రాంబాబు,పూనెం చిన్న లింగన్న,చింత కృష్ణ,రాంబాబు,స్వర్ణపాక రమేష్, సీమల చంద్రయ్య,మోకాళ్ళ సారయ్య, వాసం కన్నయ్య,లక్ష్మీ సూరా పాషా, బిక్షం,పాశం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం

**-మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్**



**బయ్యారం/అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త):** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే మాజీ ఐటీ శాఖమంత్రి రాం రెడ్డి దామోదర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడం పట్ల ఇల్లందు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ విచారం వ్యక్తం చేశారు.మా కుటుంబానికి సన్నిహితులైన రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం.అయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్ధిస్తూ దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు బయ్యారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఎన్నో సామాజిక సేవలను అందించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే వారని,వారు మృతి చెందే వరకు, ఎంతోమంది పేదలకు సేవ చేసి ఆదుకున్నారని,రాంరెడ్డి బ్రదర్స్ అంటే తెలియని వారు ఉండరని, రెండు తెలుగు రాష్ట్రాలలో పేరు ప్రతిష్టలు ఉన్న గొప్ప నాయకులని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

**-బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్**



**బయ్యారం/ అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నియమించే అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ నాయకులపై, కార్యకర్తలపై ఉందని శనివారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు అన్ని విధాలుగా కృషిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి,అరాచకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ,ఎక్కువ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.పార్టీ నాయకులు ఐక్యంగా పనిచేసి,స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు కట్టుబడి ఉండాలన్నారు.

## బాధిత కుటుంబాలకు శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయాలు




**రాయపర్తి/అక్టోబర్4(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన జడ కొమురయ్య, కందుకూరి సాయిలు,పోలేపాక ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యాలతో మరణించగా శనివారం బాధిత కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయాలు అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన కోమటి యాదగిరి,పాము సుభద్ర,గొల్లపల్లి పిచ్చయ్య అనారోగ్య కారణాలతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంతుండగా పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,ఫౌండేషన్ ప్రతినిధిలు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్,సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్‌లి స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనం

**- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**దమ్మపేట/అక్టోబర్4(జర్నలిస్ట్ వార్త):**ఆయిల్ ఫామ్ రైతుల రాష్ట్ర స్థాయి సమ్మేళనంలో ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివ రావు, జారే ఆదినారాయణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పామాయిల్ రైతులు.మంత్రి తుమ్మల ను సన్మాంచిన పామాయిల్ రైతుల తో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్క ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు బాటలు వేశారన్నారు. 31 జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగుకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఏ ప్రభుత్వంలో ఉన్నా ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ కు కృషి చేశారాని తెలిపారు.అప్పారావు పేట పామాయిల్ ఫ్యాక్టరీ ఓ.ఈ.ఆర్ ఆధారంగానే పామాయిల్ గెలలు ధర నిర్ణయం.15 వేలు ఎకరాలు పైగా ఆయిల్ ఫామ్ ఉన్నచోట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం.నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ అత్యాధునిక టెక్నాలజీ తో నిర్మాణం,త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మెట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చెయ్యడం జరుగుతుందని అన్నారు.

# ఒకరి నేత్రదానం మరొకరి జీవితానికి వెలుగులు.

**తల్లి నేత్రాలను దానం చేసిన కుమారుడు. - మండలంలో చర్చనీయాంశంగా మారిన నేత్ర దానం.**

**తన తల్లి ఆత్మ సంతృప్తి కోసమే నేత్ర దానం. - వేముల రాజయ్య.**





**వేలేరు/అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త):** అవయవాలను కళ్లను(నేత్రాలను) దానం చేయడం ద్వారా కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్న వారికి కంటి చూపును అందించే ఒక గొప్పకార్యం, నేత్రం దానం ద్వారా ఒకకన్ను ఒకవ్యవక్తికి, మరోకన్ను మరొక వ్యక్తికి కంటి చూపును అందించి ఇద్దరి అందుల జీవితాలకు వెలుగునింపవచ్చుననే ఆలోచన కలిగిన వేముల వెంకటమ్మ జీవించి ఉన్నప్పుడే నేత్రదానం చేయాలనే నిర్ణయం తీసుకున్నారు, శనివారం వెంకటమ్మ తనస్వగ్రామమైన శోడశపల్లిలో మృతిచెందగా ఆమె కుమారుడు వేముల రాజయ్య మనుమలు కుమార్, శంకర్ కుటుంబ సభ్యులు వెంకటమ్మ ఆశయం మేరకు ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ సిబ్బందికి అవయవాలు (నేత్రదానం) చేసిన ఘటన హనుమకొండ జిల్లా వేలేరు మండలంలో చర్చనీయాశంగా మారింది. ఈసందర్భంగా కుమారుడు రాజయ్య మాట్లాడుతూ తన తల్లి మరణానికి ముందే తన అవయవాలను దానం చేయాలని నిర్ణించుకున్నారని మాతల్లిగారి కోర్కె మేరకు తన కళ్లను (నేత్రాలను) దానం చేయడం జరిగిందని అన్నారు మనదేశంలో ఎంతో మంది అంధులు అంధకారంలో జీవిస్తూ ఉన్నారని అందులో తన మరణానంతరం నేత్రాలు ఎవరికైనా ఉపయోగపడితే తనతల్లి ఆత్మకు శాంతి చేకూరుతుందనే ఆశాభావంతో నేత్రాలను దానం చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో వేముల వెంకటమ్మ నేత్రాలను దానం చేయడం వలన వెంకటమ్మ మృతి చెంది ఆదర్శవంతురాలయిందని గ్రామస్తులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శ

**రాయపర్తి, అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు విక్రమ్ రెడ్డి తండ్రి, సన్నూరు గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు భీష్మా రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శనివారం భీష్మా రెడ్డి పార్ధవ దేహానికి పూలమాల వేసే నివాళులు అర్పించి భీష్మారెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అతని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం మండలంలోని పన్యా నాయక్ తండా కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ నాయక్ కుమారుడు గణేష్ ఇటీవల జరిగిన రోడ్డు



ప్రమాదంలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు కిషన్ నాయక్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కొంతం సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సంపత్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. సంపత్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈధులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, కుంట రమేష్, కుందూరు జయపాల్ రెడ్డి చిట్యాల వెంకన్న ఎండి నాజర్ చెవ్వ కాశీనాదం, కాంచనపల్లి వనజ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# చెల్లని బిసి జివోతో కాంగ్రెస్ ఎన్నికల ప్రకటన

**ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు -మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపణ**

జనగామ,**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)** చట్టపరంగా చెల్లని జీఓ తెచ్చి స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని హరిపిరాల, వెలికట్టే గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలకు ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేసి, ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి నిజంగా ధైర్యం ఉంటే ఎన్నికల పక్రియను వేగవంతం చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి తన శిష్యుడేనని, కానీ బ్రోకర్ రాజకీయాలు ఆడుతున్నట్లు దుయ్యబట్టారు. మూడుసార్లు గెలవకపోయినా బ్రోకర్ పనులు చేస్తూ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను తరచూ వాయిదా వేస్తూ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. హైకోర్టు గడువు ఒత్తిడిలోనే ప్రభుత్వం బీసీలపై మొసలి కన్నీరు కారుస్తూ రాజ్యాంగబద్ధం కానీ జీఓను తెచ్చిందన్నారు. బీసీ సంఘాలు, రాజ్యాంగ నిపుణులు కూడా ఈ జీఓ చెల్లదని చెబుతున్నా, ప్రభుత్వం నోరు



మెదపకపోవడం వెనుక దాగివున్న మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రకటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తప్పా మరే ఒక్క మంత్రి, ఎమ్మెల్యే ఎన్నికలపై మాట్లాడక పోవడం కాంగ్రెస్ లోపాలను బయట పెడుతోందన్నారు. ఎన్ని సర్వేలు చేయించినా తీవ్ర ప్రజా వ్యతిరేకత కాంగ్రెస్‌పై ఉందని తెలుసుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మోసపూరిత పద్ధతులు అవలంబిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 22 నెలల్లో ప్రజలకు ఎంత బాకీ పడిందో స్పష్టంగా చూపించేందుకు బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన 'కాంగ్రెస్ బాకీ కార్డులను' ఇంటింటికి పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులను సూచించారు. ప్రజల అవగాహన పెరిగింది, పాలకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గంలో పలవురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు.తాజాగా పాలకుర్తి కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తార హస్తం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం ఆమె గులాబీ కండువా కప్పుకున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో తార బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓయూ నేత పృథ్వీ రెడ్డి కూడా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామం నుండి 120 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఝాన్సీ రెడ్డి తీరు వల్లే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశామని నేతలు పేర్కొన్నారు.

# రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలి..

## - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం బ్యూరో/అక్టోబర్4 (జర్నలిస్ట్ వార్త):** రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారంపత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలన్నారు.

వానాకాలం ధాన్యం కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్

పత్తి, ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధర లభించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై, కపాస్ కిసాన్ యాప్ పై శనివారం సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో జిల్లాకు సంబంధించి 2 లక్షల 60 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం మొత్తం 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ఉందని అన్నారు. సన్న ధాన్యం కొనుగోలుతో పాటు 3 నుంచి 4 నెలల లోపు మిల్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తూర్పారా పట్టిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన యంత్రాలను అందుబాటులో పెట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. ప్రతి క్లస్టర్ పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని ఏ.ఈ.ఓ. సర్టిఫై చేయాలని అన్నారు. ధాన్యం కోతలు క్రమ పద్ధతిలో జరిగేలా చూడాలని, హార్వెస్టర్ల పనితీరు సరిగా ఉండేలా ఏ.ఈ.ఓ. లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం పరిధిలో అవసరమైన గన్ని బ్యాగులు వారికి కేటాయించిన మిల్లుల నుంచి తెచ్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. రైతులకు గన్ని బ్యాగులను ముందే ఇచ్చే పద్ధతి మారాలని అన్నారు. జిల్లాలో అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు అందుబాటులో పెట్టాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లర్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి కొనుగోలు సులభతరం చేసే కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ లో పత్తి ధర పడిపోతున్న నేపథ్యంలో కనీస మద్దతు ధర చెల్లించి సిసిఐ ద్వారా కొనుగోలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని అన్నారు. నాణ్యమైన పత్తి పంట (8 శాతం తేమ) క్వింటాల్ 8110 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందని అన్నారు. తేమ శాతం తగ్గుతూ ఉంటే మద్దతు ధర తగ్గుతుందని దీనిపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. పత్తి రైతులు మార్కెట్ కు వచ్చి ఇబ్బందులు పడకుండా ఇంటి వద్ద నుంచి స్లాట్ బుక్ చేసుకునే విధంగా కపాస్ కిసాన్ యాప్ లో సౌకర్యం కల్పించామని అన్నారు. పత్తి కొనుగోలు సంబంధిత సేవలకు రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 18005995779, వాట్సాప్ సేవలకు 8897281111 నందు సంప్రదించాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కారానికి ఆదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పత్తి కొనుగోలు, కపాస్ కిసాన్ యాప్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.



ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం. శ్రీలత, సంబంధిత అధికారులు, ఏడిఏలు, ఏఓలు, ఏఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మగూడెం స్కూల్ లో మినీ జిరాక్స్ మిషన్ వితరణ.




**తల్లాడ/అక్టోబర్4(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం లయన్ మిత్రులు సేవా భావం గల దొబ్బల శ్రీనివాసరావు వారి కుమారుడు అరవింద్ జన్మదినోత్సవం సందర్భంగా అన్నారుగూడెం, గ్రామంలో గల, నిమ్మగూడెం స్కూల్ లో మినీ జిరాక్స్ మిషన్ వితరణ. ఈ సందర్భంగా అధ్యక్షులు, డిస్టిక్ జాయింట్ సెక్రెటరీ దారా శ్రీనివాసరావు, మాట్లాడుతూ అరవింద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వాళ్ల నాన్న, దొబ్బల శ్రీనివాస్ రావు ప్రతి సంవత్సరము జడ్పిహెచ్ఎస్ స్కూల్ కానీ ఇక్కడ నిమ్మగూడెం స్కూల్ గానే ప్రతి స్కూలుకు ఏదో ఒక సహాయం చేస్తుంటారు, చిన్న స్కూల్ అయినా పిల్లలకు జిరాక్స్ మిషన్ ఎగ్జామ్స్ టైం లో పేపర్లు జిరాక్స్ తీయడానికి అనుకూలంగా ఉంటాయని అందుకు సహాయం చేసిన దొబ్బల శ్రీనివాస్ రావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నంబూరు కనకదుర్గ ప్రసాద్, శీలం వెంకటరెడ్డి, కటికి వెంకటేశ్వరరావు, మారెళ్ళ వెంకటేశ్వరరావు, నిమ్మగూడెం స్కూల్ యాజమాన్యం హెచ్ఎం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని అరవింద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ జాయింట్ సీక్రెటరీ గా అన్నెపు కుమార్




**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్4 (జర్నలిస్ట్ వార్త) :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ జాయింట్ సీక్రెటరీ గా స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు కు చెందిన అన్నెపు కుమార్ నియ మితులయ్యారు. అక్టోబర్ 23 తేదిన మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ పట్టణంలోషూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, జనరల్ సీక్రెటరీ ఐలయ్య ఆధ్వర్యంలో జరిగినటువంటి స్టేట్ జనరల్ బాడీ మీటింగ్,నూతన కమిటీ ఎన్నికకోసం ముఖ్యఅతిధిగా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఇండియా సీక్రెటరీ జీత్రత్ త్రోమర్ సమక్షమ్మలో నూతన కమిటీని ఎన్నుకో వడం జరిగింది. ఈ నూతన కమిటీలో తనను నమ్మి రాష్ట్ర జాయింట్ సీక్రెటరీగా ఎన్నుకోవడం పై రాష్ట్ర కమిటీకి అన్నెపు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. షూటింగ్ బాల్ ను రానున్న రోజుల్లో రాష్ట్ర జాతీయలో ముందుకు తీసుకుపోతనని తెలపడం జరిగింది.

# ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్4 (జర్నలిస్ట్ వార్త) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని శ్రీ స్వామివారి వారకల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.వివిధ గ్రామా లనుండి పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవా లయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు రత్నాకర్ రెడ్డి, డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గోలి రాజ శేఖర్, గణగోని రమేశ్, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, ప్రధాన అర్చ కుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెం ట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్, కృష్ణా, మహేష్, రాజ శేఖర్, అన్నప్రసాద దాతలు: రమేష్ - శారద,శ్రీధర్ - పద్మావతి రంగారెడ్డి-ప్రమీల,వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి జెడ్పిటిసి రేసులో చెవుల యాదగిరి



**స్టేషన్ ఘన్పూర్/అక్టోబర్4 (జర్నలిస్ట్ వార్త) :** కాంగ్రెస్ నుంచి జడ్పిటిసి రేసులో మండలంలోని కొత్త పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు చెవుల యాదగిరి ఉన్నట్లు ఆయనఅనుచరుల ద్వారా తెలిసింది. కొత్త పెల్లి గ్రామానికిచెందిన చెవుల యాదగిరి ఇంటర్మీడియ ట్ వరకు చదవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల అధ్యక్షుడిగా, మొదటి నుండి కాంగ్రెస్ లో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ 1988 నుండి 1994 వరకు మొదటిసారి సర్పంచిగా, రెండవ సారి 2001 నుండి 2006 వరకు యాదగిరి భార్య యాదలక్ష్మి ఎంపీటీసీగా, యాదగిరి సర్పంచ్ గా, 2009 నుండి 2012 వరకు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా 2013 నుండి 2018 వరకు సింగిల్ విండో డైరెక్టర్ గా పనిచేయడం జరిగింది. గత 40 సంవత్సరాల నుండి పార్టీలో ఉంటూ సీనియర్ నాయ కుడిగా మండలంలోని అన్ని గ్రామాల్లో సుపరిచితుడు గా నిలిచాడు. కాంగ్రెస్ అధిష్టానం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీనియర్ నాయకుడైన చెవుల యాదగిరికి జెడ్పిటిసి టికెట్ ఇస్తే పాత కొత్త అనే తేడా లేకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలుఅందరూ కలిసి అన్నిగ్రామాల్లో పరిచయంఉన్న చెవులయాదగిరి ని గెలిపించు కోవడం సులభతరం అవుతుందని, ప్రజలు, ఆయన అనుచరులు చెప్పుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్థానిక సంస్థల ఎన్నిక ల్లో జడ్పిటిసిగా సీనియర్ నాయకులకు అవకాశం ఇస్తారా, యువ నాయకత్వానికి అవకాశం ఇస్తారా వేచి చూడాల్సిందే.


# నూతన వరుడును ఆశీర్వదించిన నాయకులు.



**తల్లాడ/అక్టోబర్4(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర కోటేశ్వరరావు, శ్రీలత దంపతుల కుమారుడు రవికుమార్ వివాహం శనివారం రాత్రి జరగనుంది. ఈ సందర్భంగా నూతన వరుడు రవికుమార్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు(కె.వి), పొన్నం కృష్ణయ్య, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు మోహన్ రావు, టిడిపి కూచిపూడి వెంకటేశ్వరావు హాజరై నూతన వరుడికి అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పిన్ని హరీష్, స్థానికులు ఉన్నారు.

# రాజరాజేశ్వరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు






**వర్ధన్నపేట/అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో దుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అవతారంలో అలంకరించి భక్తులకు ఆరాధనీయమైన దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల జోరుతో భక్తి తరంగాలు అలుముకున్నాయి. వేద పండితుడు కలకోట గోపాలచారి ఆధ్వర్యంలో అర్చకులు రామాచారి, శ్రవణ్ కుమార్, ప్రశాంత్ లు వివిధ పూజా కార్యక్రమాలు, హెూమాలు, మంగళహారతులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. పూజలు, నైవేద్యాలతో భక్తి వాతావరణం నెలకొంది. ఉత్సవాల చివరి రోజు దాతల సన్మాన కార్యక్రమం నిర్వహించగా, దుర్గా ఉత్సవ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జంట జలాశయాలకు భారీగా వరదనీరు

## మరోమారు గేట్లు ఎత్తి మూసీలోకి నీటి విడుదల

## అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక



హైదరాబాద్,**అక్టోబర్ 4(జర్నలిస్ట్ వార్త)** ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు.

# చూపులతోనే హృదయాలు దోచుకుంటున్న అనుపమ!



అనుపమ పరమేశ్వరన్ ఈ మధ్యకాలంలో ఏం చేసినా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే నిలుస్తోంది. టిల్లు స్క్వేర్ మూవీతో తన రూట్ మార్చిన ఈ ముద్దుగుమ్మ వరుస ఫోటోషూట్స్, వరుస సినిమాలతో ఊపు మీద ఉంది.అయితే అలాంటి ఈ ముద్దుగుమ్మ తాజాగా తన ఇన్స్టా ఫోటోలతో మరోసారి స్పెషల్ మీడియాలో హైలెట్ గా నిలిచింది. తాజాగా ఎల్లో కలర్ క్రాప్ టాప్ లో ఉన్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇందులో గోల్డెన్ కలర్ టాప్ ఎల్లో కలర్ బాటమ్ తో ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. స్లీవ్ లెస్ గోల్డెన్ కలర్ టాప్ లో తళుక్కుమని మెరిసిపోతుంది.. అంతేకాదు చెవులకు పెద్ద చెవి దుద్దులను పెట్టి తన లుక్ లో చెవి దుద్దులనే హైలెట్ చేసింది. రింగుల జుట్టుతో మత్తెక్కించే కళ్ళతో ఉన్న ఈ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. ఈ హాట్ ఫోటోలను చూస్తే ఎవరైనా సరే అనుపమ అందానికి ఫిదా అవ్వాల్సిందే. అలా ఫోటోలతో కుర్రకారు గుండెల్లో మంట పెట్టిన అనుపమ పరమేశ్వరన్ ఇలాంటి ఫోటోల వల్లే సోషల్ మీడియాలో మరింత ఫేమస్ అవుతుంది. ముఖ్యంగా ఈ హీరోయిన్ ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో సాంప్రదాయమైన లుక్ తో అందరినీ కట్టిపడేసింది. కానీ రాను రాను అందరిలాగే ఈ హీరోయిన్ కూడా తయారైంది అనేలా కొన్ని విమర్శలు ఎదుర్కొంది. ఎందుకంటే సినిమాల్లోకి వచ్చినా కొత్తలో అనుపమ పరమేశ్వరన్ ఒక్క సినిమాలో కూడా బోల్డ్ పాత్రలో నటించలేదు. పొట్టి బట్టలు వేసుకోలేదు. కానీ రౌడీ బాయ్స్ సినిమాతో రూట్ మార్చేసింది. ఈ సినిమాలో కాస్త బోల్డ్ గా నటించడంతోపాటు రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చిపోయి నటించింది. దాంతో ఈ హీరోయిన్ ని ఇలాంటి పాత్రలో కూడా తీసుకోవచ్చని దర్శక నిర్మాతలకు ఓ క్లారిటీ వచ్చింది. డీజే టిల్లు సినిమాకి సీక్వెల్ గా వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో మాత్రం పూర్తి బోల్డ్ గా కనిపించింది. పొట్టి పొట్టి బట్టలు వేయడంతో పాటు లిప్ లాక్ లతో రెచ్చిపోయి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే అప్పటివరకు ఈ హీరోయిన్ ని అభిమానించిన అభిమానులు కూడా ఇదేంటి ఈ హీరోయిన్ ఇలా మారిపోయింది అని నోరెళ్లబెట్టి టిల్లు స్క్వేర్ సినిమాలో ఆమె పర్ఫామెన్స్ ను చూసి షాక్ అయిపోయారు. అయితే అలాంటి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ సినిమా తర్వాత బోల్డ్ పాత్రలకు కూడా ఓకే చెప్పి మరిన్ని అవకాశాలు అందుకుంటుంది.అలా ఈ హీరోయిన్ టిల్లు స్క్వేర్ మూవీ తర్వాత పరదా అనే లేడీ ఓరియంటెడ్ మూవీ తో వచ్చింది. పరదా అనే డిఫరెంట్ కాన్సెప్ట్ ఉన్న మూవీని ఎంచుకొని సమాజంలో ఆడవాళ్లు ఎదుర్కొనే ఇబ్బందుల గురించి ఈ సినిమాలో చూపించగా.. అందులో అద్భుతంగా నటించింది. కానీ ఈ సినిమా పెద్దగా విజయం సాధించలేదు. ఆ తర్వాత వెంటనే బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో కిష్కింధపురి అనే మూవీ తో వచ్చి దెయ్యం పాత్రలో అందర్నీ భయపెట్టేసింది. అలా వరుస సినిమాలు చేస్తూ సౌత్ ఇండస్ట్రీలో బిజీ బిజీగా ఉంటున్న ఈ హీరోయిన్ చేతిలో ప్రస్తుతం ఎల్ క్లాసికో,ది పెట్ డిటెక్టివ్ అనే మలయాళ సినిమాలతో పాటు తెలుగులో భోగి, తమిళంలో బైసన్ అనే సినిమాలు ఉన్నాయి.




# క్లైమాక్స్ ను మించిన ప్రీ క్లైమాక్స్

సాధారణంగా ఏ సినిమాలో నైనా ప్రీ క్లైమాక్స్ దగ్గర నుంచి కథ మరింత వేగాన్ని పుంజుకుంటుంది .. అనూహ్యమైన మలుపులు తీసుకుంటుంది. ఇక్కడి నుంచి కథ మరింత పట్టుగా .. పకడ్బందీగా నడుస్తూ ఉంటుంది. అందువలన ప్రేక్షకులు మరింత శ్రద్ధపెట్టి అలా కథను ఫాలో అవుతూ ఉంటారు. క్లైమాక్స్ లో కథ అనేక విశేషాలు .. విన్యాసాలు చేస్తూ చివరికి ప్రేక్షకులకు సంతృప్తిని కలిగిస్తూ ముగుస్తుంది. కథ ఎంత గొప్పగా మొదలైన దాని సక్సెస్ ముగింపు పైనే ఆధారపడి ఉంటుంది.అయితే కథ ఏదైనా ప్రీ క్లైమాక్స్ కి మించి క్లైమాక్స్ ఉండవలసి ఉంటుంది. కొన్ని సందర్భాలలో క్లైమాక్స్ కంటే ప్రీ క్లైమాక్స్ హెవీగా అనిపిస్తుంది. క్లైమాక్స్ కంటే కూడా ప్రీ క్లైమాక్స్ ఎక్కువ ఇంపాక్ట్ ను చూపిస్తుంది. అలాంటి అరుదైన ఒక సన్నివేశం మనకి 'కాంతార: చాప్టర్ 1'లో కనిపిస్తుంది. ఈ సినిమా ప్రీ క్లైమాక్స్ లో రాజుకీ .. హీరోకి మధ్య అడవిలో చోటుచేసుకునే సన్నివేశం సినిమా మొత్తానికి హైలైట్ గా నిలుస్తుంది. దేవుడు ఆవేశించినట్టుగా హీరో చేసే హడావిడి ఆడియన్స్ తో ఔరా అనిపిస్తుంది.

ఈ సీన్ చూస్తున్నంత సేపు ఇదే క్లైమాక్స్ సీనేమో అనిపిస్తుంది. ఇహ జరిగిన తరువాత ఓంకార్ ఏం ఉంటుందనే ఆలోచన కలుగుతుంది. అయితే క్లైమాక్స్ నుకూడా బాగానే డిజైన్ చేశారు .. గ్రాఫిక్స్ తో హడావిడి చేశారుగానీ, ఆడియన్స్ పై ప్రీ క్లైమాక్స్ ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. క్లైమాక్స్ కంటే ఎక్కువ మార్కులను కొట్టేస్తుంది. ఈ మధ్య కాలంలో వచ్చిన సినిమాలలో క్లైమాక్స్ కంటే, ఎక్కువ ఇంపాక్ట్ చూపించిన ప్రీ క్లైమాక్స్ కలిగినదిగా 'కాంతార: చాప్టర్ 1' కనిపిస్తుందని చెప్పచ్చు.

# 'ది రాజా సాబ్' డబ్బింగ్ ప్రారంభం.. సంక్రాంతికి రావడం పక్కా!



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, విలక్షణ దర్శకుడు మారుతి కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'ది రాజా సాబ్'. భారీ అంచనాల నడుమ తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి చిత్ర బృందం ఒక కీలక అప్‌డేట్‌ను పంచుకుంది. సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో భాగంగా తాజాగా డబ్బింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించింది.ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సినిమా పనుల్లో వేగం పెంచారు. ఇందులో భాగంగానే డబ్బింగ్ పనులు మొదలుపెట్టారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిన విషయం తెలిసిందే.ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ ప్రముఖ నటుడు సంజయ్ దత్ ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు బొమ్మన్ ఇరానీ, సప్తగిరి, వీటీవీ గణేష్, ప్రభాస్ శ్రీను తదితరులు ఇతర కీలక పాత్రలలో నటిస్తున్నారు.

# వరుస ఫ్లాప్స్ .. శ్రీదేవి కూతురిని టాలీవుడే కాపాడాలి?



గత కొన్ని రోజులుగా జాన్వీకపూర్ వరుస డిజాస్టర్లు మూటగట్టుకుంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్లో ఇటీవల 'పరమ్ సుందరి' అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో భారీ డిజాస్టర్ ను మూటగట్టుకుంది. ఆ తర్వాత 'హోమ్ బౌండ్' అంటూ మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమాకు సరైన ప్రమోషన్స్ లేకపోవడం వల్లే ఈ చిత్రం విడుదల అయిన విషయం కూడా చాలామందికి తెలియదు అని చెప్పాలి. అలా ఈ సినిమా మొదటి రోజు కేవలం 30 లక్షలు మాత్రమే వసూలు చేసి డిజాస్టర్ గా నిలిచింది. అయితే ఈ సినిమా ఆస్కార్ ప్రదర్శనకు ఎంపికైన విషయం తెలిసిందే. % ఇదిలా ఉండగా మరొకవైపు కరణ్ జోహార్ నిర్మాణంలో వచ్చిన 'సన్నీ సంస్కారికీ తులసీ కుమారి' సినిమాలో కూడా నటించింది. వరుణ్ ధావన్ హీరోగా నటించారు.. భారీ అంచనాల మధ్య పెద్ద ఎత్తున ప్రమోషన్స్ తో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. అక్టోబర్ 2న విడుదలైన ఈ సినిమా కథ రొటీన్ కథ కావడంతో ప్రేక్షకులు దీనిని ఆదరించలేకపోతున్నారు. ఇలా వరుసగా బాలీవుడ్ లో మూడు చిత్రాలు చేస్తే మూడు చిత్రాలు కూడా డిజాస్టర్ కావడం ఆశ్చర్యంగా మారింది. అయితే ప్రస్తుతం అమ్మడి చూపు టాలీవుడ్ పైనే పడింది అని చెప్పడంలో సందేహం లేదు. విషయంలోకి వెళ్తే.. గత ఏడాది కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా వచ్చిన చిత్రం దేవర. ఈ సినిమా ద్వారానే తెలుగు ప్రేక్షకులను పలకరించింది జాన్వీ కపూర్. పైగా ఇది ఈమెకు తొలి తెలుగు సినిమానే అయినా ఈ సినిమా మంచి సక్సెస్ అందించింది. ఇప్పుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' సినిమాలో కూడా జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. దీనికి తోడు నాని హీరోగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో కూడా జాన్వీ కపూర్ నటిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ ఆశలన్నీ కూడా టాలీవుడ్ పైనే ఉన్నాయని చెప్పాలి.ఎందుకంటే కొంతకాలంగా బాలీవుడ్ పైనే ఆశలు పెంచుకున్న ఈ ముద్దుగుమ్మకు అక్కడ కనీసం ఒక్క సినిమా కూడా మంచి విజయాన్ని అందించలేకపోయింది. దీంతో ఇప్పుడు ఈమె కెరియర్ ముందుకు సాగాలి అంటే ఈమెను టాలీవుడ్ సినీ పరిశ్రమ మాత్రమే కాపాడాలి అంటూ జాన్వీ అభిమానులు కూడా కామెంట్లు చేస్తున్నారు.

# శింబు కోసం రూటు మార్చిన వెట్రిమారన్



ఫిల్మ్ ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు మంచి క్రేజ్ ఉంటుంది. ఆ క్రేజ్ ఎంతలా ఉంటుందంటే వారిద్దరి కలయికలో సినిమా వస్తుందంటే ఆ సినిమా కచ్చితంగా అంచనాలకు మించి ఉంటుందని ఆడియన్స్ అనుకునేలా. ఈ నేపథ్యంలోనే వారి కలయికలో వచ్చే సినిమాలకు మంచి హైప్ ఏర్పడుతూ ఉంటుంది. అలాంటి ఓ కాంబినేషన్ ఇప్పుడు బ్రేక్ అవుతున్నట్టు తెలుస్తోంది. వెట్రిమారన్ దర్శకత్వంలో శింబు సినిమా ఇక అసలు విషయానికొస్తే, కోలీవుడ్ ఇండస్ట్రీలో మాస్, కంటెంట్ కలిపి చూపించగల డైరెక్టర్ ఎవరంటే అందరూ చెప్పే మొదటి పేరు వెట్రిమారన్. ఆడుకలాం, వడా చెన్నై, అసురన్ లాంటి సినిమాలతో డైరెక్టర్ గా ఆయన వేసి ముద్ర అలాంటిది. రీసెంట్ గా తన ప్రొడక్షన్ కంపెనీని మూసేస్తున్నట్టు అనౌన్స్ చేసి అందరికీ షాకిచ్చిన వెట్రిమారన్ ప్రస్తుతం శింబు తో చేస్తున్న సినిమాపైనే తన ఫోకస్ ను పెట్టారు. ఎక్కువగా జీవీతో సినిమాలు చేసిన వెట్రిమారన్ శింబు స్టైల్, వెట్రిమారన్ రియలిస్టిక్ మేకింగ్ ఎలా ఉంటుందో అని ఆడియన్స్ ఈ ప్రాజెక్టు విషయంలో ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. ఇదిలా ఉంటే వెట్రిమారన్ సినిమాల సక్సెస్ లో మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ పాత్ర కూడా ఎంతో కీలకం. వెట్రిమారన్ సినిమాలకు ఎక్కువగా ఆయనే సంగీతం అందించడంతో ఇప్పుడు శింబు సినిమాకు కూడా జీవీనే మ్యూజిక్ ఇస్తారని అంతా అనుకున్నారు. శింబు49కు అనిరుధ్ మ్యూజిక్ కానీ శింబు49 కోసం వెట్రిమారన్ రూట్ మార్చినట్టు తెలుస్తోంది. ఈ సినిమా కోసం వెట్రిమారన్ సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ను లైన్ లోకి దించుతున్నట్టు సమాచారం. ఆడు కలాం నుంచి వడా చెన్నై వరకు ఎన్నో సూపర్‌హిట్ ఆల్బమ్స్ ను ఇచ్చిన జీవీ ప్రకాష్ ను కాదని మరీ వెట్రిమారన్ ను అనిరుధ్ ను తీసుకోవడానికి కారణం సినిమాకు ఫ్రెష్ ఎనర్జీ తీసుకునిరావడానికే అని తెలుస్తోంది. ద

# ఒటిటిలోకి వచ్చేస్తున్న 'మిరాయ్'..



తేజా సజ్జా, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మిరాయ్'. ఫాంటసీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా సూపర్ హిట్ అయింది. తొమ్మిది శక్తివంతమైన గ్రంథాలను దక్కించుకొని అమరత్వం సాధించి ప్రపంచాన్ని జయించాలనుకునే ఓ దుష్టశక్తిని, హీరో ఎలా అంతం చేస్తాడనే కథాంశంతో ఈ సినిమా రూపొందింది. అయితే ఇప్పుడు ఈ సినిమా ప్రేక్షకులకు మరింత చేరువ కానుంది. ఈ సినిమా త్వరలోనే ఒటిటిలో సందడి చేయనుంది.ప్రముఖ ఒటిటి సంస్థ జియో హాట్‌స్టార్‌లో మిరాయ్ అక్టోబర్ 10వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఒటిటి సంస్థ సోషల్‌మీడియా ద్వారా పంచుకుంది. "తొమ్మిది గ్రంథాలు, ఒక అంతులేని శక్తి, ఈ బ్రహ్మాండాన్ని కాపాడటానికి ఒక సూపర్‌యోధ. మిరాయ్, ఇండియా యొక్క సూపర్‌హీరో మీ ఇంటికి వస్తున్నాడు" అంటూ హాట్‌స్టార్ పేర్కొంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది.